# ముందుమాట

**1.** భారత రాజ్యాంగంలోని 151(2)వ అధికరణం, ఇంకా ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014లోని సెక్షన్ 45(1) అనుసరించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల గవర్నర్లకు సమర్పించటం కోసం 2013 మార్చితో ముగిసిన సంవత్సరానికి సంబంధించి ఈ ఆడిట్ నివేదికను రూపొందించటం జరిగింది. ఈ నివేదిక ఒకప్పటి అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినది.

**2.** అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని సామాన్య మరియు సామాజిక రంగాలకు సంబంధించి పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధి శాఖ, మునిసిపల్ పరిపాలన - పట్టణాభివృద్ధి శాఖలలోని ముఖ్యమైన ఆడిట్ సమీక్షలు, నియమపాలనపట్ల ఆడిట్ పరిశీలనలు ఈ నివేదికలో ఉన్నాయి. ఈ రెండూకాక మిగతా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఆడిట్ విశ్లేషణలు 'సామాన్య మరియు సామాజిక రంగాల ఆడిట్ నివేదికలో' ఉంటాయి.

**3.** 2012-13 సంతవ్సరం పద్దులను నమూనా తనిఖీ చేసినప్పుడు గుర్తించిన అంశాలతోపాటు అంతకు ముందు సంవత్సరాలలోనే గమనించినా అప్పటి నివేదికలలో చేర్చని అంశాలను కూడా ఈ నివేదికలో ప్రస్తావించటం జరిగింది; అంతేకాకుండా, 2012-13 తదుపరి చోటుచేసుకున్న విషయాలను సైతం సందర్భానుసారం ఈ నివేదికలో పొందుపర్చటం జరిగింది.

**4.** భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ఆడిట్ నిర్వహించటం జరిగింది.

**5.** ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే అనువాదానికి ఆధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.